చెత్త తరలింపు ఇలాగేనా?

- నగరంలో కానరాని తడి, పొడి చెత్త సేకరణ
- ఇష్టారాజ్యంగా వ్యర్థాల తరలింపు



నగరంలో ఇష్టారీతిన చెత్తను వాహనాల్లో తరలిస్తున్న దృశ్యాలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో చెత్త సేకరణ, తరలింపు అస్తవ్యస్తంగా జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరలించాలని ప్రచారం చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదు. నగరంలో ఇష్టారాజ్యాంగా చెత్త సేకరణ జరుగుతుంది. అలాగే చెత్తను వాహనాల్లో నిర్లక్ష్యంగా తరలిస్తున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు..

చెత్త సేకరణ అంతంతే...

నగరంలో 60 డివిజన్లు, 6 జోన్ కార్యాలయాలు ఉన్నాయి. 4లక్షల జనాభా ఉంది. కార్పొరేషన్ పరిధిలో సుమారు 1250కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కో జోన్ పరిధిలో 200 వరకు కార్మికులు విధులు నిర్వహిస్తు ఉండగా, 20కి పైగా వాహనాలు చెత్తను ఇంటింటికి తిరిగి సేకరిస్తూ, డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో మొక్కుబడిగా చెత్త సేకరణ వాహనలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి నిత్యం చెత్త తీసుకపోవడానికి వాహనాలు రావాల్సి ఉండగా.. రెండు రోజులకు ఒకసారి వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే కార్మికులు రాలేరని, వాహనం చెడిపోయిందని, ఇలా కారణాలు చెబుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెత్త సేకరణ అంతంత మాత్రంగానే జరుగుతున్నా... అధికారుల లెక్కల్లో మాత్రం రోజుకు 180 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నామని చెబుతున్నారు.

ఎరువు తయారీ లేకపాయే..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త సేకరణకు డబ్బాలను సైతం అందజేసింది. అయినా తడి, పొడి చెత్త సేకరణ జరగడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు సైతం విఫలం అయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే గతంలో చెత్త ద్వారా ఎరువును తయారీ చేసేవారు. ఇట్టి ఎరువును ప్రతి నిత్యం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉద్యోగుల ద్వారా అతి తక్కువ ధరలో విక్రయించేవారు. గత కొన్ని నెలలుగా డంపింగ్‌యార్డులో ఎరువు తయారీ లేకుండా పోయింది. ఎరువుల తయారీపై అధికారులు నోరు మెదపడం లేదు.

వాహనాలు రాకుంటే ఫిర్యాదు చేయాలి..

ప్రతి నిత్యం నగరంలో 180 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తున్నాం. నగరంలో ఇంటింటికి వాహనాలు తిప్పాలని ఆదేశాలు ఇచ్చాం. ఎక్కడైనా చెత్త తరలించే వాహనాలు రాకుంటే మాకు ఫిర్యాదులు చేయాలి. ప్రస్తుతానికి ఎరువులు తయారీ లేదు.

– సాజీద్, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో, నిజామాబాద్



నగరంలోని డంపింగ్‌యార్డులోని చెత్త

క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంతో పాటు హుస్సేన్ నగర్ గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం భారత్ జాగృతి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో కంటివెలుగు శిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జర్నలిస్టుల కోసం కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి రాజలింగం, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. 6న రెండో విడత కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

కాగడాలతో కాంగ్రెస్ నేతల నిరసన



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందన్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా చేయడంలో భాగంగానే రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేశారని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రవి, నాయకులు ఎర్రన్న, నర్సారెడ్డి, బాలరాజ్ నాయక్, మల్లేష్, చందర్ నాయక్, నర్సింగ్, గణేష్, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు హనుమాన్ స్వాముల పాదయాత్ర



సిరికొండ: మండలంలోని మైలారం, హుస్సేన్ నగర్, చిన్నవాల్గోట్ గ్రామాలకు చెందిన హనుమాన్ స్వాములు మంగళవారం కొండగట్టు అంజన్న క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనడానికి కొండగట్టుకు పాదయాత్రగా వెళుతున్నట్లు స్వాములు తెలిపారు. వేములవాడలో రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం కొండగట్టుకు చేరుకుంటామని వారు తెలిపారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రంలో టెన్త్ ప్రశ్న పత్రం లీకేజి ఘటనపై విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి బాధ్యత వహిస్తు రాజీనామ చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మహేష్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్ష పత్రాల లీకేజీపై బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు.

కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో మంగళవారం యశోద వెల్‌ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సర్పంచ్ గాదారి నర్సారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత శిక్షణను మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ మంజుల, డీఎస్‌టీ ఇన్‌చార్జి సంధ్యారాణి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

మాక్లూర్: నిజామాబాద్‌లో ఈనెల 16 జరిగే బహుజన విద్యావంతుల వేదిక సభ కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంగళవారం మండలంలోని వల్లభాపూర్‌లో సభ్యులు ఆవిష్కరించారు. వేదిక జిల్లా కార్యదర్శి సురేష్ కావళ్ల మాట్లాడుతూ.. ఈనెల 16న నిజామాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమానికి బహుజన మేధావులు, విద్యావెత్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సురేష్ కావళ్ల విజ్ఞప్తి చేశారు.

పురోభివృద్ధిలో దేశ ఆర్థిక వ్యవస్థ


సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో అధ్యాపకులు

నిజామాబాద్‌అర్బన్: భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాలతో పోలిస్తే పురోభివృద్ధిలో ఉందని తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విద్యావర్ధిని అన్నారు. నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో రెండోరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి అంశాలను వివరించారు. అనంతరం హైదరాబాద్ యూనివర్సిటీ డీన్ రమణమూర్తి మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రస్తుతం వృద్ధిరేటు అనేక కారణాలకు దారితీస్తుంది అన్నారు.

సదస్సులో పలువురు విద్యార్థులు పరిశోధన పత్రాలు సమర్పించారు. ఉత్తమ పరిశోధన చేసిన వారికి సర్టిఫికేట్లు అందించారు. కన్వీనర్ ఆడెప్ప, సంపత్, రవీందర్‌రెడ్డి, స్వప్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాచారం..

నేటి నుంచి విశ్వశాంతి మహాయాగం



నిజామాబాద్ సిటీ: నగరంలో నేటి నుంచి 79వ విశ్వశాంతి మహాయాగం ప్రారంభం కానుంది. ఈసందర్భంగా మంగళవారం భక్తుల అవగాహన కోసం నగరంలో కృష్ణజ్యోతి స్వామిజీని ఊరేగించారు. కార్యక్రమంలో మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత, గడీల రాములు, మీసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సుందరకాండ పారాయణం

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యనగర్ అభయ వీర హనుమాన్ కమ్యూనిటీ హాల్‌లో గురువారం సాయంత్రం హనుమాన్ జయంతి సందర్భంగా సుందరకాండ పారాయణం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చారుగొండ సురేష్, విశ్వనాథ్‌చారిలు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏఎన్‌ఎం సెలక్షన్ లిస్టు అవకతవకలపై విచారణ చేపట్టాలి


అదనపు కలెక్టర్‌తో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ఏఎన్‌ఎం సెలక్షన్ లిస్టులో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి, అర్హులకు న్యాయం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఎంహెచ్‌వోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ.. ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్నారు. అర్హులైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అశుర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

నిజామాబాద్ సిటీ: హిందూ దేవుళ్లను కించపరిచేవిధంగా నవీపేట్ సొసైటీ చైర్మన్ అబ్బన్న వ్యాఖ్యలు చేయడం సరికాదని, తక్షణమే క్షమాపణ చెప్పాలని హనుమాన్ మాలధారులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్‌లో రాస్తారోకో చేపట్టారు. అఖిలభారత హనుమాన్ దీక్ష సేవాసమితి ఇందూర్ విభాగం పట్టణ గురుస్వామి దేశాయ్ గంగాధర్, మురళి, గుండా సతీష్ రాథోడ్, శ్రీశైలం, కులచారి సంతోష్, హిందూ ఐక్య వేదిక కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.



హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు

నిజామాబాద్ సిటీ: హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో గురువారం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీరహనుమాన్ విజయయాత్ర (శోభాయాత్ర)ను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆకుల లక్ష్మన్ కోరారు. నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 6న ఉదయం 10 గంటలకు కంఠేశ్వర్ ఆలయం వద్ద యాత్ర ప్రారంభమై, గోల్‌హనుమాన్ వరకు కొనసాగుతుందన్నారు. అక్కడ సాయంత్రం భారీ బహిరంగ సభతో యాత్ర ముగుస్తుందన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహకరించాలని కోరారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కిషన్, నగర అధ్యక్షుడు రఘురామ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శంకర్, గోరక్ష ప్రాంత సహ ప్రముఖ్ పిట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం


- కుక్కల దాడులతో గాయాలపాలవుతన్న ప్రజలు
- వాహనాల వెంట పడుతున్న వైనం



సిరికొండలో రాత్రి వేళలో రోడ్డుపై గుంపులుగా ఉన్న కుక్కలు

సిరికొండ: మండలంలో గ్రామ సింహాలు (కుక్కలు) స్వైర విహారం చేస్తున్నాయి. మండలంలోని ఏ గ్రామంలో చూసిన కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఎక్కడా చూసినా ఏ గల్లీల్లో చూసినా ఏ రోడ్లపైనా చూసినా కుక్కలు గుంపులుగా సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే పలు గ్రామాల్లో కుక్కలు దాడులు చేయడంతో ప్రజలు గాయాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో వాహనాల వెంటపడుతుండటంతో వాహనాలను వేగంగా పోనిచ్చి అదుపుతప్పి చోదకులు కింద పడి గాయాలబారిన పడుతున్నారు. తాళ్లరామడుగు ఒడ్డెర కాలనీ, కొండాపూర్ ఒంటిప్ప తండా, పెద్దవాల్గోట్ ఒడ్డెర కాలనీ వద్ద ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

కుక్కల దాడుల వివరాలు..

గత ఏడాదిలో 707మంది కుక్కల దాడిలో గాపడినట్లు పీహెచ్‌సీ రికార్డులో నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరిలో 45, ఫిబ్రవరిలో 52, మార్చిలో 64 మంది కుక్క కాటుకు గురయ్యారు. కుక్కల దాడితోగాయాలపాలై మృతి చెందిన ఘటనలు నెలకొన్నాయి. గతంలో న్యావనంది గ్రామంలో కుక్కకాటుకు గురైన వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, వారం తర్వాత మరణించింది. తూంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ కుక్కల దాడికి గురైంది. న్యావనందికి చెందిన ప్రదీప్, రావుట్లకు చెందిన రాజమణి, ముషీర్‌నగర్‌కు చెందిన సాయిరాం, పందిమడుగు గ్రామానికి చెందిన ఆంజనేయులు కుక్కల దాడిలో గాయపడ్డాడు. గతంలో న్యావనంది, కొండాపూర్ గ్రామాల్లో కుక్కలు దాడి చేయడంతో పదుల సంఖ్యలో గొర్రెలు మృతి చెందాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.


కుక్కల దాడితో మృతి చెందిన గొర్రెలు(ఫైల్)


గాయపడిన బాలుడు (ఫైల్)

రోడ్డుపై వెళ్లలేకపోతున్నాం..



గ్రామాల్లో కుక్కల సంఖ్య పెరిగిపోయాయి. రాత్రివేళలో రోడ్ల వెంట తిరగాలంటేనే భయమేస్తోంది. మా ఇంటి వద్ద కొన్ని రోజుల కిందట మా పక్కింటి వృద్ధురాలిపై కుక్కలు దాడి చేయడంతో గాయాలయ్యాయి.కుక్కలు మందలుమందలుగా దాడి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో వాహనాల వెంట పడుతున్నాయి. కుక్కలతో పిల్లలు భయపడిపోతున్నారు. కుక్కల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

–మోహన్, సిరికొండ

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవీపేట: హనుమాన్ జయంతి, రంజాన్ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై రాజారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఎంపీపీ సంగెం శ్రీనివాస్, శాంతి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,900	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	54,450	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	40	60
బెండకాయ	40	60	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	15	30
మెంతికూర	35	50	గోరుచిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	45	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– దసరా –(తెలుగు), 10.20, 1.30, 4.10,7.30, 10.30
స్క్రీన్–2– డంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లీష్) 10.30, 7.30
భోలా (హిందీ–3డీ) – 1.35
దాస్ కా దమ్కీ –4.30, 10.40
స్క్రీన్–3– భోలా (హిందీ–3డీ) – 10.20, 7.45, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– భోలా (హిందీ–3డీ) – 12.30, 3.40, 7.30, 10.40
స్క్రీన్–2 – జాన్‌విక్ చాప్టర్–4 (ఇంగ్లీష్) – 12.20
దసరా – 3.50, 7.15, 10.30
స్క్రీన్–3– దాస్ కా దమ్కీ –12.00
జాన్‌విక్ చాప్టర్–4 (ఇంగ్లీష్) – 3.10, 6.40, 10.10
స్క్రీన్–4– డంజియన్స్ అండ్ డ్రాగన్స్ (ఇంగ్లీష్) 1.15, 10.20
పరారీ – 4.10 దాస్ కా దమ్కీ – 7.10

దేవి – దాస్ కా దమ్కీ
నటరాజ్ – భోలా (హిందీ–3డీ)
లలితామహల్ – దసరా
విజయ్ – బలగం

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామంలో మంగళవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ నీరడి రాజేశ్వర్ అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు బోగా శ్రీధర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

వితంతు పింఛన్ల పంపిణీ

రుద్రూర్: చందూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నూతనంగా ఐదుగురికి మంజూరైన వితంతు పింఛన్లను మంగళవారంసర్పంచ్ బొడ్డోళ్ల సత్యనారాయణ పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ అశ్విని సాయిలు, డీలర్ నర్సింల పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన పద్మశాలీ సంఘ సభ్యులు

రుద్రూర్: బాన్సువాడలోలో మంగళవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని రుద్రూర్ పద్మశాలి సంఘం, ముదిరాజ్ సంఘ సభ్యులు కలిశారు. మండలకేంద్రంలో పద్మశాలి ఫంక్షన్ హాల్ అదనపు పనుల కోసం నిధులు కేటాయించాలని స్పీకర్‌ను కోరారు. రుద్రూర్ విండో మాజీ చైర్మన్ పత్తి రాము, చేనేత సంఘ అధ్యక్షుడు నారాయణ, బీఆర్‌ఎస్ నేతలున్నారు.

కల్వర్టుల నిర్మాణానికి భూమిపూజ



మోర్తాడ్: మండలంలోని పాలెం, తిమ్మాపూర్, ధర్మోరాలలో కల్వర్టుల నిర్మాణం కోసం మంగళవారం ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ రవి భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్‌లు సంతోష్‌రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, రాజేశ్వర్, సహకార సంఘం చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి నాయకులు అజారోద్దిన్ పాల్గొన్నారు.

ఫైలేరియా లింఫాటిక్ సర్వే

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి, కమ్మర్‌పల్లిలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫైలేరియా లింఫాటిక్ సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని విద్యార్థుల నుంచి రక్త నమూనాలు సేకరించి, సర్వే చేశారు. వైద్య సిబ్బంది సాయన్న, సుప్రియ, సత్యనారాయణ ఉన్నారు.

రెంజల్(బోధన్): రెంజల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రక్త పరీక్షలు నిర్వహించారు. జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్‌రావ్, ఆరోగ్య విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

వేల్పూర్: మండలంలోని అక్లూర్ గ్రామానికి డబుల్‌రోడ్డు మంజూరు చేసినందుకు రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు నాగధర్‌రెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంలో పట్టు సాధించాలి

నందిపేట్ (ఆర్మూర్): ఇంగ్లీష్ భాషపై పట్టుతో ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు అని సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగరాజు సూచించారు. నందిపేటలోని సూర్యోదయ హైస్కూల్లో మంగళవారం ఇంగ్లీష్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంపై తమ ప్రతిభను వివరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.